## క్లుప్తంగా

### నేడు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం

భీమవరం (ప్రకాశంచౌక్): పట్టణంలోని చింతలపాటి బాపిరాజు హైస్కూల్ ఆవరణలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఎం.శ్యామల తెలిపారు. 28, 29, 30, 31, 32, 33, 34 వార్డుల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

### కలెక్టర్‌ను కలిసిన శాలివాహన అభివృద్ధి సంస్థ చైర్మన్

భీమవరం (ప్రకాశంచౌక్): రాష్ట్ర శాలివాహన అభివృద్ధి సంస్థ చైర్మన్ ఎం.పురుషోత్తం, కమిటీ సభ్యులు గురువారం స్థానిక కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతిని మర్యాద పూర్వకంగా కలిశారు. చైర్మన్, కమిటీ సభ్యులు కలెక్టర్‌తో మాట్లాడుతూ శాలివాహన, కుమ్మరి సామాజిక వర్గాల ప్రజలు అన్ని అంశాల్లో అభివృద్ధి చెందేలా కృషి చేస్తున్నట్లు వివరించారు. పలు సమస్యలపై ఆమెకు వినతి పత్రం అందజేశారు. అర్హత ఉన్నా పలువురికి జగనన్న చేదోడు పథకం అందలేదని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో శాలివాహన కమిటీ సభ్యులు బిరుదుకోట చింతన్న, పెనుగొండ లక్ష్మి, సకినేటిపల్లి ఉమామహేశ్వరరావు, యర్రవరపు రామకృష్ణ, పెనుగొండ లక్ష్మి తదితరులు ఉన్నారు.

### శాశ్వత అన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం

కాళ్ల: మండలంలోని సీసలి గ్రామంలో వేంచేసియున్న షిర్డీ సాయిబాబా ఆలయం శాశ్వత అన్నదాన పథకానికి గ్రామానికి చెందిన కట్రెడ్డి రామచంద్రరావు, వరలక్ష్మి దంపతుల కుమార్తె కృష్ణవేణి పుట్టినరోజు సందర్భంగా రూ.1,05,000 విరాళాన్ని గురువారం అందజేశారు. ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్‌పర్సన్ తోరం అనంతలక్ష్మి సత్యవతి దేవి దాత కుటుంబ సభ్యులకు బాబా ప్రత్యేక దర్శనం కల్పించి శేష వస్త్రం, ప్రతిమతో సత్కరించారు.

### ఉండి రైతుకు సత్కారం

ఉండి: జిల్లాలో అధిక దిగుబడులు సాధిస్తూ, కొత్త వరి వంగడాల పరిశోధనలకు సహకరిస్తున్న ఉండికి చెందిన రైతు భూపతిరాజు హరినాధరాజును గురువారం రబీ విత్తన దినోత్సవాన్ని పురస్కరించుకుని మార్టేరు వరి పరిశోధనా కేంద్రంలో శాస్త్రవేత్తలు సత్కరించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా తనకు ఉండి లయన్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేగేశ్న అనంతలక్ష్మి, కన్నెగంటి రూత్‌కళ తదితరులు అభినందనలు తెలిపినట్లు పేర్కొన్నారు.

### ఉపాధ్యాయులు మార్గదర్శకులు కావాలి

సాక్షి, భీమవరం: ఉపాధ్యాయులు విద్యార్థులకే కాక వారి తల్లిదండ్రులకు కూడా మార్గదర్శకులుగా ఉండాలని భీమవరం డీఎన్నార్ కళాశాల ఎన్‌సీసీ ఆఫీసర్ ఎ.వీరయ్య అన్నారు. అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీ విజ్ఞాన వేదిక ఆధ్వర్యాన స్థానిక పొట్టి శ్రీరాములు మున్సిపల్ బాలికోన్నత పాఠశాలలో 8 మంది ఉపాధ్యాయులను సత్కరించారు. కార్యక్రమంలో రచయిత కలిగొట్ల గోపాల శర్మ, చెరుకువాడ రంగసాయి, ఎం.సూర్యనారాయణ, కె.దుర్గ, అరసవల్లి సుబ్రమణ్యం, ఉండపల్లి రమేష్ నాయుడు, భట్టిప్రోలు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

### మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు

పాలకోడేరు: గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. గురువారం మోగల్లులో జల జీవన్ మిషన్ పథకం కింద రూ.60 లక్షల వ్యయంతో నిర్మించే వాటర్ ట్యాంక్ (ఓహెచ్‌ఆర్), పైప్‌లైన్ నిర్మాణానికి గురువారం ఆయన భూమి పూజ చేశారు. కార్యక్రమంలో మంతెన బాపిరాజు, పెన్మత్స వెంకటరాజు బాబు, ఉప సర్పంచ్ పెన్మత్స సీతారామరాజు, ఉండి ఏఎంసీ చైర్మన్ బి.వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు పెన్మత్స వెంకటలక్ష్మి, కాటూరి శాంత కుమారి, పంపన శ్రీను పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### బాణసంచా వ్యాపారానికి దరఖాస్తు చేసుకోవాలి

సాక్షి, భీమవరం: దీపావళి పండుగ సందర్భంగా బాణసంచా వ్యాపారానికి దరఖాస్తు చేసుకోవాలని భీమవరం ఆర్డీవో దాసి రాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వచ్చే నెల 7వ తేదీ నుంచి నవంబర్ 4వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. దరఖాస్తుదారులు దరఖాస్తుతో పాటు ఆధార్ కార్డు, పాన్‌కార్డు, చలనా ఒరిజినల్‌తో సహా జీఎస్టీ చెల్లించిన రసీదును జతపర్చాల్సి ఉంటుందని ఆర్డీవో తెలిపారు.

### ఆర్థిక సాయం అందజేత

ఉండి: ఇటీవల పాలకోడేరు మండలం గొల్లలకోడేరులో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఉండి మండలం మహదేవపట్నం శివారు ఉప్పరగూడేనికి చెందిన కాలా శ్రీనివాస్‌కు వసుధ ఫౌండేషన్ ఆధ్వర్యాన గురువారం భీమవరం మెంటేవారి తోటలో రూ.10 వేలు ఆర్థికసాయాన్ని ఫౌండేషన్ ప్రతినిధి ఎంవీ శివరామరాజు చేతుల మీదుగా అందజేశారు. అలాగే గొల్లలకోడేరు గ్రామానికి చెందిన చింతపల్లి శ్రీనివాస్ అనే వ్యక్తి ప్రమాదంలో మరణించగా అతని భార్య ప్రభావతికి, మరో బాధితుడు చింతపల్లి మాణిక్యాలరావుకు రూ.10 వేలు చొప్పున సాయం అందజేసినట్లు వైఎస్సార్ సీపీ నాయకుడు పాలా రాధాకృష్ణ తెలిపారు.

# ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యం

ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



వీరవాసరం మండలం రాయకుదురులో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

వీరవాసరం: ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఆకాంక్షించారు. గురువారం మండలంలోని రాయకుదురు గ్రామ పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకంలో 3,500 వ్యాధులకు పైగానే కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉచితంగా వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. కొన్ని ప్రైవేటు ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ పథకం అమలులో ఉన్నప్పటికీ రోగులను తప్పుదోవ పట్టించి వారికున్న వ్యాధులు ఆరోగ్యశ్రీ పథకంలోకి రావడం లేదని, రోగుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని అన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని తీసుకొచ్చారని తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, డీఎంహెచ్‌ఓ మహేశ్వరరావు, ఆర్‌డీఓ దాసి రాజు, సర్పంచ్ గెడ్డం భారతి, గొలగాని సత్యనారాయణ, కడలి ధర్మారావు, గెడ్డం భాస్కరరావు, గుబ్బల సత్యనారాయణ, గూడూరి ఓంకార్, మానుకొండ ప్రదీప్, పి.లీల, వైద్య అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**ప్రజా సంక్షేమమే సీఎం జగన్ ధ్యేయం**

కాళ్ల: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని జెడ్పీటీసీ సభ్యుడు పచ్చిగోళ్ల సోమేశ్వరరావు అన్నారు. మండలంలోని కలవపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండాలనే ఆలోచనతో చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజలకు ప్రత్యేక వైద్య నిపుణులు పరీక్షలు చేశారు. ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గేదల జాన్, కలవపుడి సొసైటీ బ్యాంక్ చైర్మన్ బర్రె గంటయ్య, తోటకూర సీతారామరాజు, ముదుండి వెంకట నర్సింహరాజు, మంతెన రామరాజు, ఈవోపీఆర్డీ భాస్కర్‌రావు పంచాయతీ కార్యదర్శులు ఎం.అనూష, సతీష్, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

**ప్రజలకు ఆరోగ్య భాగ్యం**

ఉండి: రాష్ట్ర ప్రజలకు జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్య భాగ్యాన్ని కలుగజేసారని చెరుకువాడ సర్పంచ్ కొండవేటి సాంబశివరావు, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు పీవీఆర్‌కే ఆంజనేయరాజు అన్నారు. గురువారం గ్రామంలో సర్పంచ్ సాంబశివరావు, పార్టీ గ్రామ అధ్యక్షుడు కొండవేటి సత్యనారాయణ ఆధ్వర్యాన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా 26 వైద్య పరీక్షలు నిర్వహించి 565 వ్యాధులకు చికిత్సలు చేస్తున్నట్లు తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్షకు అన్నివర్గాల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. అందుకే ప్రజలంతా మళ్లీ తమకు జగనే సీఎం కావాలని కోరుకుంటున్నారన్నారు. రోగులకు జగనన్న ఆరోగ్య సురక్ష కిట్‌లను అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ కొప్రపాటి అనిత, భగవాన్‌రాజు, దాట్ల గణేష్, బందెల ప్రమీల, ఆర్‌కే, బొడ్డు నాగన్న, వైద్యాధికారులు, సిబ్బంది, అంగన్‌వాడీ, ఆశా వర్కర్ పాల్గొన్నారు.

**ఆరోగ్యానికి పెద్ద పీట**

పాలకోడేరు: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తున్నారని, దీనిలో భాగంగానే జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. గురువారం శృంగవృక్షంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని పరిశీలించిన ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమాన్ని గ్రామంలోని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైద్య సిబ్బంది ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ప్రారంభించారు. వైద్య శిబిరంలో పాలకోడేరు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ చినమిల్లి రంగం నాయుడు ఆధ్వర్యాన డాక్టర్ లీలా లక్ష్మి, భీమవరం నుంచి వచ్చిన వైద్యులు ఎస్.సాయి సింధు, ఎస్.రంగారావు, కంటి వైద్య నిపుణులు కేఎస్ రాజాబాబు వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. శిబిరాన్ని జిల్లా ప్రాజెక్టు అధికారి సుగుణ రాజు పరిశీలించారు. కార్యక్రమంలో పెన్మెత్స వెంకట్రాజు (బాబు), పంపన శ్రీను, మంతెన బాపిరాజు, గోడి భూషణం, మద్దుల మాళి, కోనాల ప్రకాష్, జాలే సునీత, పెన్మెత్స సీతారామరాజు, బలే చిట్టిబాబు, పెన్మెత్స నర్సింహరాజు, చిల్లా రత్నరాజు, శివకోడు హనుమంతరావు, గుండు నాగేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు పెన్మెత్స వెంకటలక్ష్మి, కాటూరి శాంతకుమారి పాల్గొన్నారు.

**ప్రతి కుటుంబానికి ఆరోగ్య భద్రత**

భీమవరం అర్బన్: రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి ఆరోగ్య భద్రత కల్పించేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చర్యలు తీసుకుంటున్నారని ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు అన్నారు. భీమవరం మండలం గూట్లపాడు గ్రామంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష మెగా వైద్య శిబిరం నిర్వహించారు. జెడ్పీటీసీ కాండ్రేగుల నరసింహరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు మాట్లాడుతూ వైద్య శిబిరాలను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంపీడీవో కె.వెంకటలక్ష్మి, పీహెచ్‌సీ వైద్యురాలు సీహెచ్ ధనలక్ష్మి, సర్పంచ్‌లు జల్లా కొండయ్య, ఒడుగు ముత్యాలరాజు, రాష్ట్ర ఔట్ సోర్సింగ్ డైరెక్టర్ కొప్పర్తి సత్యనారాయణ పాల్గొన్నారు.

**కిటకిటలాడుతున్న వైద్య శిబిరాలు**

ఆకివీడు: జగనన్న ఆరోగ్య సురక్ష విస్తృతంగా కొనసాగుతోంది. గ్రామాలు, పట్టణంలో ఇంటింటికీ వెళ్లి రోగులకు ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు వైద్య సేవలు అందిస్తున్నారు. మరోపక్క సచివా లయ పరిధిలో ప్రత్యేక వైద్య బృందాలతో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలు రోగులతో కిటకిటలాడుతున్నాయి. మండలంలోని చినకాపవరంలో 612 మందికి, అప్పారావుపేట 354, చెరుకుమిల్లి 484, చినమిల్లిపాడు 602 మంది రోగులకు పరీక్షలు చేసి, ఉచితంగా మందులు అందజేశారు. కంటి పరీక్షలు నిర్వహించి, ఉచితంగా కళ్లజోళ్లు అందజేస్తున్నారు. జగనన్న ఆరోగ్య సురక్షను ప్రతి ఆరు నెలలకొకసారి ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

**నేడు మహదేవపట్నంలో వైద్య శిబిరం**

ఉండి: ప్రజారోగ్య పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని శుక్రవారం ఉండి మండలం మహదేవపట్నం రెండో సచివాలయ పరిధిలో నిర్వహిస్తున్నట్లు ఉప సర్పంచ్ ముదునూరి సుబ్బరాజు, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు పీవీఆర్‌కే ఆంజనేయరాజు తెలిపారు. ఉదయం 11గంటలకు డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు కార్యక్రమాన్ని ప్రారంభించి పర్యవేక్షిస్తారని వారు తెలిపారు.



ఆకివీడు 16వ వార్డులో మహిళకు రక్త పరీక్షలు చేస్తున్న ఏఎన్ఎం రూనీస్



పాలకోడేరు మండలం మోగల్లులో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు



కాళ్ల మండలం కలవపూడిలో ప్రజలకు మందులు అందజేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



ఉండి మండలం చెరుకువాడలో రోగులకు జగనన్న ఆరోగ్య సురక్ష కిట్‌లను అందిస్తున్న సర్పంచ్ సాంబశివరావు, వైఎస్సార్ నాయకుడు పీవీఆర్‌కే ఆంజనేయరాజు

### ఎమ్మెల్యే శ్రీనివాస్‌కు అభినందనల వెల్లువ



భీమవరంలో ఎమ్మెల్యే శ్రీనివాస్‌ను అభినందిస్తున్న ఏఎంసీ చైర్మన్ బాబు తదితరులు

సాక్షి, భీమవరం: శాసన సభకు ప్రభుత్వ విప్‌గా నియమితులైన భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌ను ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులు అభినందనలతో ముంచెత్తారు. ప్రభుత్వ విప్‌గా, పబ్లిక్ అండర్ టేకింగ్స్ కమిటీ చైర్మన్‌గా శ్రీనివాస్‌ను నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేయడంతో గురువారం భీమవరంలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే శ్రీనివాస్‌ను ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ తోట భోగయ్య, రేవూరి గోగురాజు, మానుకొండ ప్రదీప్, కోమటి రాంబాబు, మాదిరెడ్డి శ్రీనివాస్ తదితరులు పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలిపారు.

**వీరవాసరంలో..**

వీరవాసరం: ఏపీ శాసన సభకు ప్రభుత్వ విప్‌గా నియమితులైన ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌కు గురువారం పలువురు అభినందనలు తెలిపారు. శాలువాలతో సత్కరించారు. అభినందనలు తెలిపిన వారిలో ఆర్డీవో దాసి రాజు, ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాలదుర్గ నాగమల్లేశ్వరరావు, జేసీఎస్ కన్వీనర్ మానుకొండ ప్రదీప్ కుమార్, రాయకుదురు సర్పంచ్ గెడ్డం భారతి తదితరులు ఉన్నారు.

**ఆకివీడులో..**

ఆకివీడు: రాష్ట్ర ప్రభుత్వ విప్‌గా నియమితులైన ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఏఎంసీ మాజీ చైర్మన్ మోటుపల్లి గంగాధరరావు ఆకాంక్షించారు. ఎమ్మెల్యే శ్రీనివాస్‌ను గురువారం కలిసి అభినందనలు తెలిపారు. తూర్పుకాపు కార్పొరేషన్ డైరెక్టర్ జగ్గురోతు విజయ్ కుమార్, కౌన్సిలర్ గేదల అప్పారావు, రైస్ మిల్లర్ కొటికలపూడి వెంకట సూర్యనారాయణ, డి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### పేరంటాలమ్మ హుండీ ఆదాయం లెక్కింపు

ఉండి: మండలంలోని వెలివర్రులో వేంచేసియున్న వీర పేరంటాలమ్మ ఆలయంలో హుండీని గురువారం లెక్కించారు. శృంగవృక్షం గ్రూపు దేవాలయాల ఈవో ఎన్‌వీఎస్ నర్సింహరాజు పర్యవేక్షణలో ఆలయ ఈవో రుద్రరాజు ఫణిరామ కిషోర్ ఆధ్వర్యాన జరిగిన హుండీ లెక్కింపులో అమ్మవారికి రూ.2.82 లక్షల ఆదాయం సమకూరినట్లు వారు తెలిపారు. ప్రతి నాలుగు నెలలకు ఒకసారి హుండీ లెక్కిస్తున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ముదునూరి రంగరాజు, కోపల్లి సతీష్ రాజు, బొక్కా భవానీ, పేటేటి బాజ్జీ, చెంచులక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ రోడ్ల అభివృద్ధికి చర్యలు



రాయకుదురులో శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

వీరవాసరం: గ్రామీణ రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ తెలిపారు. రాయకుదురులో గురువారం పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి సమస్యలు ఎదురైనా తక్షణం పరిష్కరించడానికి ప్రభుత్వం ముందు ఉంటుందని వివరించారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రెయినేజీల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. బడుగు, బలహీనవర్గాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. రూ.6.80 లక్షల నిధులతో ఏర్పాటు చేసిన నూతన వీధిలైట్ల ప్రారంభం, రూ.13.5 లక్షల నిధులతో సీసీ రహదారి నిర్మాణానికి ప్రారంభోత్సవం, ఎస్సీ, బీసీ కాలనీలో రూ.10 లక్షల నిధులతో ఏర్పాటు చేస్తున్న రహదారి నిర్మాణానికి శంకుస్థాపన, రూ.4 లక్షలతో నిర్మించిన మానసా దేవి గుడివద్ద నిర్మించిన రహదారి ప్రారంభం, రూ.4.70 లక్షల నిధులతో జగన్నాథపురంలో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాలదుర్గ నాగమల్లేశ్వరరావు, గ్రామ సర్పంచ్ గెడ్డం భారతి, మండల వ్యవసాయ సలహా మండల చైర్మన్ గోలగాని సత్యనారాయణ, జేసీఎస్ కన్వీనర్ మానుకొండ ప్రదీప్ కుమార్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కడలి ధర్మారావు, గూడూరి ఓంకారం, పోలిశెట్టి సత్యనారాయణ, గెడ్డం భాస్కరరావు, పోలిశెట్టి శివన్నారాయణ, షేక్ సత్తార్ సాహెబ్, కామన నాగేశ్వరరావు, తోట భోగయ్య, కె.జ్యోతి, స్వామి నాయుడు పాల్గొన్నారు.

### ఉచిత ధ్యాన శిక్షణ

వీరవాసరం: స్థానిక తోటవీధిలోని రామాలయం ఆవరణలో గురువారం వీరవాసరం మండల పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ ఆధ్వర్యాన ఉచిత ధ్యాన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. తణుకుకు చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు, సీనియర్ పిరమిడ్ మాస్టర్ జి.సుధాకర్ జ్ఞాన బోధ చేశారు. కార్యక్రమంలో జిల్లా కో–ఆర్డినేటర్ కేవీడీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ గ్రాఫ్ పడిపోయింది

- డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు
- పాలకోడేరులో గడప గడపకు మన ప్రభుత్వం



పాలకోడేరులో లబ్ధిదారులకు నవరత్నాల బ్రోచర్‌ను అందిస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు

పాలకోడేరు: తెలుగుదేశం పార్టీ గ్రాఫ్ పడిపోయింది.. మరలా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఖాయమని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు స్పష్టం చేశారు. గురువారం పాలకోడేరు సచివాలయం 2 పరిధిలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. అనంతరం నర్సింహరాజు మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు జైలుకు వెళ్తే సానుభూతి వస్తుందని అనుకుంటున్నారని, అయితే అలాంటి స్పందన ప్రజల్లో లేనే లేదన్నారు. ఎన్నో స్కామ్‌లు చేసి చంద్రబాబు కేసుల్లో ఇరుక్కున్నారని శిక్ష పడటం ఖాయమన్నారు. లోకేష్ కూడా స్కామ్‌ల్లో ఉన్నాడని, త్వరలో ఆయన కూడా జైలుకు వెళ్తాడని, అప్పుడు తెలుగుదేశం పార్టీ చుక్కాని లేని నావ అవుతుందన్నారు. జనసేన పార్టీతో కలసి అధికారం దక్కించుకుందామని అనుకుంటున్నారని, అయితే ప్రజలంతా సీఎం జగన్‌పై నమ్మకాన్ని పెంచుకున్నారని అన్నారు. పింఛన్లు అందుకునే వారంతా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని పెద్ద కొడుకుగా భావించుకుంటున్నారని అన్నారు. చంద్రబాబు పాపం పండి, చేసిన అవినీతి అంతా బయట పడిందన్నారు. జగన్‌పై ఏ ఒక్క నేరమూ రుజువు కాలేదని, కోర్టుల్లో విచారణ జరు గుతుందన్నారు. అయితే అన్ని రకాలుగా దర్యాప్తు చేసిన తర్వాత పక్కా ఆధారాలతోనే చంద్రబాబుపై సీఐడీ అధికారులు కేసులు నమోదు చేశారని వివరించారు. ఇంకా కేసులపై కేసులు ఉన్నాయన్నారు. వాటి నుంచి బయట పడటం సాధ్యం కాదన్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వంలో పనిచేసిన ఎమ్మెల్యే ప్రజలకు ఏమీ చేయలేదని, ప్రస్తుత ప్రభుత్వంలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందాయని, ఇంటింటికీ వెళ్తుంటే సంతోషంతో ప్రజలు చెబుతున్నారని, మరలా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకుంటామని చెప్తున్నారని వివరించారు. ఉండి ఏఎంసీ చైర్మన్ బి.వెంకటేశ్వరరావు, ఎంపీపీ భూపతిరాజు చంటి రాజు, సర్పంచ్ ఇంజేటి మరియమ్మ, ఉప సర్పంచ్ దెందుకూరి వెంకటరాజు, కొత్తపల్లి కాశీ విశ్వనాథ రాజు, మంతెన బాపిరాజు, కునాదరాజు కృష్ణంరాజు, రంగరాజు, దొడ్డి యోహాను, ఏఎంసీ డైరెక్టర్ గుండు నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీ ఆదాడ లక్ష్మీతులసి తదితరులు పాల్గొన్నారు.

### డాక్టర్ వైఎస్ఆర్ సంచార పశు వైద్యశాలలో ఉద్యోగాలు

కాళ్ల: డాక్టర్ వైఎస్ఆర్ సంచార పశు వైద్యశాల ఆధ్వర్యాన ఈఎంఆర్ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ పరిధిలో డ్రైవ ర్ పోస్టుల భర్తీకి వెటర్నరీ అధికారులు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కాళ్ల, ఉండి ప్రాంతా లవారికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. వయ స్సు 37 సంవత్సరాలలోపు ఉండి 10వ తరగతి ఉత్తీర్ణులై, డ్రైవింగ్‌లో 2 నుంచి 3 సంవత్సరాల అనుభవం కలిగిన అభ్యర్థులు అర్హులని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్: 91105 95889లో సంప్రదించాలని డాక్టర్ వైఎస్ఆర్ సంచార పశు వైద్యశాలల జిల్లా మేనేజర్ శివతేజ కోరారు.



# ప్రజల సంపూర్ణ మద్దతు సీఎం జగన్‌కే

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



మాట్లాడుతున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

సాక్షి, భీమవరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఇప్పటి వరకు 99 శాతానికి పైగా అమలు చేసి సంపూర్ణ ప్రజా మద్దతును కలిగి ఉన్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరం ఏఎంసీ ప్రాంగణంలో గురువారం రాత్రి వైఎస్సార్ సీపీ భీమవరం మండలాధ్యక్షుడు తిరుమాని ఏడుకొండలు అధ్యక్షతన జరిగిన పార్టీ మండల కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. 2014 ఎన్నికలలో చంద్రబాబు 600లకు పైగానే హామీలను ఇచ్చి వాటిలో ఏ ఒక్కటీ కూడా నెరవేర్చలేదని గుర్తు చేశారు. అయితే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మాత్రం తన పాదయాత్రలో ప్రజా సమస్యలను పూర్తిగా తెలుసుకుని వాటి శాశ్వత పరిష్కారానికి నవరత్న పథకాలను ప్రకటించి కరోనా సమయంలో సైతం ఆ హామీలను నెరవేర్చి ప్రజల్లో తిరిగి రాజకీయాల పట్ల, నాయకుల పట్ల విశ్వాసాన్ని పెంచారని ఆయన స్పష్టం చేశారు. అవినీతి, అక్రమాలకు చంద్రబాబు పెట్టింది పేరు అని, అయితే ఆయన చేసిన అవినీతి, అక్రమాలు పవన్ కళ్యాణ్‌కు కనిపించని ఆయన కళ్ళులేని కబోది అని వ్యాఖ్యానించారు. చంద్రబాబు అవినీతిని ప్రశ్నించాల్సిన పవన్ కళ్యాణ్ ఎందుకు నోరు విప్పరని ప్రశ్నించారు. చంద్రబాబు జైల్లో ఉంటే ఆయనను పరామర్శించి బయటికి వచ్చి పొత్తుల కోసం మాట్లాడటం పవన్‌కే చెల్లిందని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ విమర్శించారు. ప్రస్తుతం కృష్ణా జిల్లాలో జరుగుతున్న వారాహీ యాత్ర అట్టర్ ఫ్లాప్ అయిందని వ్యాఖ్యానించారు. ప్రజలకు మంచి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ఏదో విధంగా అధికారం నుంచి తప్పించడానికి చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ,ఇతర పార్టీలు కలిసి పోటీ చేయడానికి సిద్ధపడుతున్నాయని, అయితే ఈ పార్టీలన్నీ కలిసి పోటీ చేసినా వైఎస్సార్ సీపీని ఏమి చేయలేవని, 175 సీట్లకు 175 సీట్లను కచ్చితంగా గెలుచుకుని మరోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి రావడం ఖాయమని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజలకు వివరించాలని ఆయన సూచించారు. సమావేశంలో జెడ్పీటీసీ కాండ్రేగుల నర్సింహరావు, ఎంపీపీ పేరిచర్ల విజయ నర్సింహరాజు, పార్టీ నాయకులు చినమిల్లి వెంకట్రాయుడు, కామన నాగేశ్వరరావు, తోట భోగయ్య, కొట్టి కుటుంబరావు, కోమటి రాంబాబు, తిరుమాని ధనుంజయ, కోళ్ల బాలకృష్ణ, పెనుమాల నర్సింహస్వామి తదితరులు పాల్గొన్నారు.